
ప్రజాశక్తి
గురువారం 27 నవంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు :ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, 60 ఏళ్ళ నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, గత సమ్మె కాలపు ఒప్పందాలలో భాగంగా 14 రోజుల సమ్మె కాలం జీతం ఇవ్వాలని కోరుతూ నగరపాలక సంస్థ వద్ద కొనసాగుతున్న ఆందోళన 23వ రోజుకు చేరింది. బుధవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర కమిటీ నాయకులు రాంబాబు, వరదరామయ్య మాట్లాడుతూమున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల కోసం గత 23 రోజుల నుండి శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అధికారుల స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, అశోక్, ఎం శ్రీనివాసులు, బాలు, శీను, సుజాతమ్మ, దేవ మూర్తి, లోకేష్, కామాక్షమ్మ, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కార్మికులు.. కర్షకులు కన్నెర్ర

కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్లను(నల్ల చట్టాలు)రద్దు చేయాలని కార్మిక సంఘాల డిమాండ్ చేశాయి. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయాలని విడుదల చేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ బుధవారం నగరంలో కార్మికులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. గాంధీ బొమ్మ నుంచి వి ఆర్ సి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన సాగింది. అనంతరం కలెక్టరేట్ ఎదుట సభ నిర్వహించారు. ఈ సభకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్ కుమార్ మాట్లాడుతూ సంస్కరణల పేరుతో 29 కార్మిక చట్టాలన్నింటిని కేవలం 4 లేబర్ కోడ్స్ మార్పు చేసిన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు వివి రమణయ్య మాట్లాడుతూ బీహార్‌లో ఫలితాలు అనుకూలంగా రావడంతో కేంద్రం నిస్సిగ్గుగా లేబర్ కోడ్లను అమలు చేస్తుందని దుయ్యబట్టారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలిం వెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం మోహన్ రావు, రైతు సంఘాల సమన్వయ కమిటీ నాయ కులు కోటిరెడ్డి మాట్లాడారు.ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సి ఎస్ సాగర్, ఏఐఎఫ్‌టియు నాయకులు యానాదయ్య, ఏఐటియూసి జిల్లా నాయకులు జిలా నికాన్, వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు జయరామిరెడ్డి ,సిఐటియు నగర రూరల్ కార్యదర్శి జి నాగేశ్వరరావు, కే పెంచల నరసయ్య ,సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు ఆటో కార్మిక సంఘం నాయకులు ఎం రాజా, ఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ సిఐటియు వలేటి వారిపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మధ్యాహ్నం 1గంటకు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. సిఐటియు వలేటివారిపాలెం మండల కో కన్వీనర్ ఎస్. డి గౌస్ బాషా, సిఐటియు మండల కో నాయకురాలు ఆర్ సరస్వతి, కే చెంచులక్ష్మి, పి సంపూర్ణ,ఎ. మల్లిక, లలిత, సుజాత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : కార్మికులని వీధుల పాలు చేసే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు కన్వీనర్ జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. సిపిఎం కార్యదర్శులు కే వెంకయ్య జి మల్లికార్జున మండల సిఐటియు అధ్యక్షురాలు ఎస్‌కె పద్మజ అనూష కోటేశ్వరమ్మ రైతు సంఘం నాయకులు దా మక్షయ్య విఆర్ రామయ్య సింగయ్య బీరకాయల వెంకటేశ్వర్లు ఎం సుభాన్ రామల శీను సతీషు రాము రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉలవపాడు :లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిఐటియు ఉలవపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన జరిగింది. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొని మాట్లాడారు. సిఐటియు ఉలవపాడు మండల కో కన్వీనర్ సిహెచ్ ఇందిరావతి, మండల కోశాధికారి నాళం. శ్రీదేవి, సహాయ కార్యదర్శి వాకా. లతా రెడ్డి, నాయకులు జే. వసంత, మహిత, సుజాత, సీతారావమ్మ, తిరుపతమ్మ, సుశీల నాయకత్వం వహించారు.

కందుకూరు : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉద్యోగ కార్మికులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన లేబర్ కోడుల నోటిఫికేషన్ కాపీని సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్‌ఏ గౌస్ మాట్లాడారు. మాట్లాడారు. ఇంకా సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు వి రమణమ్మ, కే రమణమ్మ మాట్లాడారు. ఏఐటీ యూసీ నాయకులు నాగేశ్వరరావు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ సల్మా కార్మికులు పాల్గొన్నారు.


నెల్లూరులో కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మిక సంఘాల నేతలు


గుడ్లూరులో..


వలేటివారిపాలెంలో..


కందుకూరులో..

సింహపురి ఉనికికే ప్రమాదం..!

◆భారీగా తగ్గిపోయిన విస్తీర్ణం
◆ప్రకాశంలోకి 'కందుకూరు'
◆గూడూరు ప్రజల ఆశలపై నీళ్లు
◆టిడిపి నేతల నిస్సాహాయత

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను మరిచిపోయినట్లు కనిపిస్తోంది .గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో చేర్చుతామని చెప్పిన వారు ప్రస్తుత ప్రతిపాదనలో ఎక్కడా చోటు ఇవ్వలేదు. కేబినెట్ మంత్రుల ఉపసంఘం ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిందా లేదా అనుమానమే.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గూడూరు నియోజకవర్గం మండలాలు, ఏయే మండలాలు జిల్లాలో చేరుతాయి. జనాభా, ఇతర భౌగోళిక స్వరూపాన్ని తెప్పించుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విభజనలో గత ప్రభుత్వంతో పోటీ పడుతోంది.. సింహపురి ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతోంది. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని అక్కడ ప్రజలు బలంగా కోరుతున్నారు. స్థానిక ఎంఎల్ఎ పాశం సునీల్‌కుమార్ అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనం చేయనున్నారు. నెల్లూరు జిల్లాలో ఉన్న సైదాపురం, కలువాయి., రాపూరు మండలాలను గూడూరు డివిజన్‌లో చేర్చి తిరుపతి జిల్లాలో ఉంచనున్నారు. ఈ నిర్ణయంతో జిల్లా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని టిడిపి నేతల మధ్య సమన్వయం లేకపోవడంతో ముఖ్యమంత్రి వద్ద బలంగా తమ వాణిని వినిపిం చలేకపోయారు. ప్రభుత్వం మరో నెల రోజుల్లో అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఇచ్చారు. 2024 ఎన్నికలకు ముందు వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజన చేసింది. ఇప్పుడు 29గా మారనున్నాయి. గతంలో ఒక్క నెల్లూరు జిల్లాను మాత్రమే రెండుగా చేశారు. గతంలో గూడూరు, నెల్లూరు, ఆత్మకూరు, నాయుడుపేట, కావలి రెవెన్యూ డివిజన్లు ఉండేవి. వాటిలో నెల్లూరు, ఆత్మకూరు, కావలి డివిజన్లతో కలిపి ప్రకాశం జిల్లాలోని కందుకూరు నియోజకవర్గాన్ని చేర్చి నెల్లూరు జిల్లాగా ఏర్పాటు చేశారు. గూడూరు, నాయుడుపేట డివిజన్లను తిరుపతి జిల్లాలో చేర్చారు. నెల్లూరు జిల్లాలో మొత్తం 38 మండలాలుగా రాష్ట్రంలో అతి పెద్ద విస్తీర్ణం జిల్లాగా ఉంది.నిన్నమొన్నటి వరకు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులోనూ, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలుపుతారని భావించారు. తాజాగా కందుకూరును ప్రకాశంలో కలపడానికి నిర్ణయం తీసుకున్నారు. గూడూరు విషయం ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

20 రోజుల క్రితం కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రభుత్వానికి నివేదిక పంపారు. గతంలో గూడూరు డివిజన్ సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి నెల్లూరులో ఉండేవి. తరువాత తిరుపతి జిల్లాలో చేరాయి. ఇప్పుడు కేవలం గూడూరు నియోజకవర్గాన్ని మాత్రమే నెల్లూరులో కలుపుతామని అన్ని సిద్ధం చేసుకున్నారు. గూడూరు మున్సిపాలిటీ, గూడూరు రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలను నెల్లూరులో కలిపేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. బుధవారం ప్రభుత్వం ఇచ్చిన జాబితాలో ఎక్కడా ఈ ప్రస్తావన లేకుండా పోయింది. ఇదే క్రమంలో గతంలో ప్రకాశం జిల్లా నుంచి నెల్లూరులో కలిసిన కందుకూరును తిరిగి అక్కడకు చేర్చుతున్నట్లు ప్రకటించారు.కందుకూరునేతలు చంద్ర బాబును ఒప్పించారు. .ప్రస్తుతం కందుకూరు నియోజకవర్గంలో లింగసముద్రం, వలేటివారిపాళెం, గుడ్లూరు, ఉలవపాడు, మండ లాలు న్నాయి ఇవి ప్రకాశం జిల్లాకు వెళ్లనున్నాయి. ఒక దశలో గూడూరును జిల్లాగా మార్పుచేసే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరిగింది. జిల్లాలోని అధికారపార్టీ నేతలు, స్థానిక ఎంఎల్ఎ కోరిక మేరకు నెల్లూరు జిల్లాలో చేర్చుతామని హామీ ఇచ్చి ఇప్పుడు మాటతప్పారు. .గూడూరు నుంచి నెల్లూరుకు కేవలం 30 నుంచి 50 కిలో మీటర్లు దూరం ఉంది. ప్రస్తుతం తిరుపతికి సుమారు 100 నుంచి 120 కిలో మీటర్లు ఉంది.



సింహపురి ఉనికికే ప్రమాదం..!

ఒకప్పుడు నెల్లూరు జిల్లా ఇప్పుడు పూర్తిగా మారిపోయిన విషయం తెలిసిందే. 46 మండలాలతో రాష్ట్రంలోనే పెద్దజిల్లాల్లో ఒకటిగా ఉన్న నెల్లూరు ఉనికి కోల్పోతోంది. ఇక్కడ పాలకులు మాట్లాడ లేకపోవ డంతో రోజు రోజుకు కుదించుకుపోతోంది. గతంలో శ్రీహరికోట, నేలపట్టు, వెంకటగిరి చేనేత అంతా తిరుపతి జిల్లాకు చేరింది. ప్రస్తుతం ఉంది కృష్ణపట్నం పోర్టు మాత్రమే. ఒక దశలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని తిరుపతిలో కలుపుతారనే ప్రచారం జరిగింది. కందుకూరు నియోజకవర్గంలోని రామాయపట్నం , బిపిసిఎల్ నెల్లూరు జిల్లాలో ఉండగా, కందుకూరు ప్రకాశం జిల్లాలో చేరనుంది. ప్రస్తుతం 38 మం డాలాలు ఉన్న నెల్లూరు ఇకపై కేవలం 30 మండ లాలకే పరిమితం కానుంది. మూడు మండలాలు తిరుపతి, ఐదు మండలాలు ప్రకాశం జిల్లాలో కలవనున్నాయి. రామాయపట్నం పోర్టు ప్రకాశం జిల్లాకు వెళ్తోంది. కావలి వద్ద కేంద్ర ప్రభుత్వం బిపిసిఎల్ ప్రాజెక్టును సుమారు రూ.95 వేల కోట్లతో నిర్మాణం చేయనుంది. సుమారు లక్ష మందికి ఉద్యోగం, ఉపాధి దొరుకుతుంది. ప్రాజెక్టుకు అనుబంధంగా అనేక ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో కందుకూరు నియోజకవర్గ పరిధిలోని రామాయపట్నంను ప్రశాశం జిల్లాలో కలిసిపోయింది. ఈ రెండు పెద్ద ప్రాజెక్టులు నెల్లూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోకి వస్తాయి. ఒక వేళ గూడూరు నియోజకవర్గం నెల్లూరులో కలిపితే గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాలు వస్తాయి. ఇక్కడ వాకాడు వద్ద దుగరాజుపట్నం పోర్టు నెల్లూరుకు చెందుతోంది. ఈ అవకాశం లేకుండా చేశారు. ఇప్పటికెనా జిల్లా నేతలు ముఖ్యమంత్రి వద్ద ఒక్కటిగా కలిసి వెళ్లి మాట్లాడితే పనిజరిగే అవకాశం ఉంది. నెల రోజులు అభ్యంతరాలు చెప్పడానికి అవకాశం ఉంది. ఏం జరుగుతుందో చూడాలి.

రూప్‌కుమార్ అరోపణలు సరికాదు

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్ :తనపై నగర డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్ ఆరోపణలు చేయటం సరికాదని నగర మేయర్ పొట్లూరు స్రవంతి పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలోని తన చాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పొదలకూరు రోడ్డు అభివద్ధి, స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటు వంటి అనేక అభివద్ధి కార్యక్రమాలకు తాను ఎంతో కృషి చేశానన్నారు. తాను అభివృద్ధికి అడ్డుపడు తున్నాని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల కారణంగా తమపై వేధింపులు పెరిగాయన్నారు. తనపై అవిశ్వాస తీర్మానాన్ని పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తనకు మద్దతు పలుకుతున్న గిరిజన సంఘ నేతలను బెదిరిస్తున్నారన్నారు. మేయర్ భర్త జయవర్ధన్ మాట్లాడుతూ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తమని ఎంతో ఇబ్బంది పెట్టారన్నారు. సిఎం, డిప్యూటీ సిఎం, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ఇంటిలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకొని కోటంరెడ్డి సోదరుల కీచక పర్వానికి ముగింపు పలకాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తమకు మద్దతు పలికిన గిరిజన నాయకులకు, అన్ని పార్టీల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



మాట్లాడుతున్న మేయర్

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : అలవాట్లు, నైపుణ్యాలు, ఆలోచనా విధానంలో స్థిరమైన అభివద్ధిని సాధించడమే వ్యక్తిత్వ వికాసం అని నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వివరించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ చిరంజీవి రెండు రోజుల పాటు స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న సక్సెస్ మంత్ర శిక్షణా తరగతులను ప్రారంభించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా బాయి, టి.పి.ఆర్.ఓ వాసు బాబు పాల్గొన్నారు.

ఎల్‌ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాశక్తి -కందుకూరు :కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ ఎల్ ఐ సి ఏజెంట్ల యూనియన్ ఏ ఓ ఐ(సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం కందు కూరు ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఓ ఐ రాష్ట్ర కోశాధికారి బెజవాడ శివయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కందుకూరు బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం మల్లికార్జురెడ్డి ,బి మధు సూధన రావు, చీదళ్ళ పిచ్చయ్య ,కే చిన్నమాల్యాద్రి ,జి మాల్యాద్రి, శ్రీధర్ పాల్గొన్నారు.



ఘనంగా క్రీడా సంబరాలు

ప్రజాశక్తి -నెల్లూరు : పి డిఎస్ యు ఆధ్వర్యంలో అమర వీరుల స్ఫూర్తితో క్రీడా సంబరాలు ఎస్ సుబ్బారెడ్డి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా సంబరాలకు . సంఘమిత్రఎడ్యుకేషనల్ చైర్మన్ సంఘమిత్ర రవీందర్ రెడ్డి. రిటైర్డ్ టీచర్. జాషువా గారు ముఖ్య అతిథులుగా వచ్చి క్రీడాలను ప్రారంభించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం సునీల్ ఎస్కే షారుక్ . నగర అధ్యక్షులు కే అఫ్షీర్. కార్యదర్శి ఎస్కె ఖాదర్ మస్తాన్. సభ్యులు .చరణ్. హర్ష నవీన్. తాహిర్. మస్తాన్. పాల్గొన్నారు.

మారేడుపల్లి ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలి

రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి -నెల్లూరు :ఆదివాసీలను అడవుల నుంచి గెంటివేసే ఆపరేషన్ కగార్‌ని వెంటనే ఆపివేయాలని, మారేడుమిల్లి ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. బుధవారం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లోని సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసు కస్టడీలో ఉన్న మావోయిస్టులను తక్షణమే న్యాయస్థానం ముందు హాజరుపర చాలన్నారు. మావోయిస్టు పార్టీ, అనుబంధ ప్రజా సంఘాలపై నిషేధం ఎత్తివేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపి పరిష్కారం చూపాలన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖ న్యాయవాది అబ్బయ్ రెడ్డి, పౌర హక్కుల సంఘం నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, పలువురు ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.


రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- తోటపల్లిగూడూరు

మొంథా తుపాన్ బాధితులకు చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ, మరియు జయ వర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ నిత్యవ సర సరుకులు పంపిణీ చేయడం చేసింది. తుపాన్ ప్రభావంతో తోటపల్లిగూడూరు మండలంలోని వీలుకాని పల్లి, వెంకన్నపాలెం, రవీంద్రపురం, శివరాంపురం, కొల్లిది బ్బ, గణపతి నగర్ గ్రామాలలోని పేద గిరిజన కుటుం బాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ఈ సమాచా రం అందుకొన్న చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ మరియు జయవర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ నెల్లూరు సంయుక్త ఆధ్వ ర్యంలో బుధ వారం నిత్యవసర సరుకులను అందజేశా రు. చై తన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇరగనబో యిన శ్రీనివాసరావు, మరియు ఫౌండర్ జయలక్ష్మి, మరి యు జయవర్ధన్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ గంటా వెంక ట రవికుమార్, సోమిరెడ్డి రేవంత్ రెడ్డి, ముత్యాల శ్రీని వాసులు ఉన్నారు.



వంతెన కోసం ఉద్యమం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి -నెల్లూరు : నెల్లూరు నగరంలో రైల్వే స్టేషన్ వద్ద తూర్పు, పడమరలను కలిపే వంతెన నిర్మించాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అందుకోసం ప్రజలు ఉద్యమించాలని పిలుపు నిచ్చింది. బుధవారం నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్లో డివైఎఫ్ఐ విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో దోమలు సమస్య విపరీతంగా ఉందన్నారు. పారిశుద్ధ్యం పరిష్కరించడంలో కార్పొరేషన్ పూర్తి వైఫల్యం చెందిందన్నారు. డివైఎఫ్ఐ నగర సహాయ కార్యదర్శి సురేంద్ర నగర ఉపాధ్యక్షులు రాజేష్ నగర కమిటీ సభ్యులు కష్ణ ,కళ్యాణ్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

రైతు సంక్షేమానికి కృషి : ఇంటూరి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెంలో రైతన్నా మీకోసం బుధవారం జరిగింది. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో రైతుల శ్రేయస్సుకు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు. గుడ్లూరు మండల వ్యవసాయ అధికారి రవి కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జొన్నలగడ్డ రమేష్, పార్టీ నాయకులు బొబ్బూరి నాగేశ్వరరావు ఉన్నారు.



ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు


నెల్లూరులో..

ప్రజాశక్తి -నెల్లూరు :రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అధికారి విజయకుమార్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అందరి చేత ప్రతిజ్ఞ చేయిం చిన అనంతరం జాయింట్ కలెక్టర్ ఎం .వెంకటేశ్వర్లు మాట్లాడారు. దేశ ప్రజల హక్కులు, బాధ్యతలు ప్రజా స్వామ్య విలువలకు భారత రాజ్యాంగం మూల స్తంభం అన్నారు.

డికె డబ్ల్యూ కళాశాలలో: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీ.కే. బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమానికి నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యా ర్థులకు బహుమతులను అంద జేశారు. ఆర్.ఐ.ఓ. వరప్రసాదరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో.. ఇందిరా భవన్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చేవూరు దేవ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.. పిసిసి అబ్జర్వర్ కమలాకర్ మాట్లాడారు. పిసిసి అబ్జర్వర్ శ్రీనివాసులురెడ్డి, సిటీ అధ్యక్షుడు ఎన్ కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు అర్బన్: మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గాంధీజీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఐబి అంకయ్య మాట్లాడారు.

ఉలవపాడు :ఉలవపాడులో బుధవారం వైసిపి ఆధ్వర్యంలో రాజ్యాంగదినోత్సవం ఘనంగా నిర్వహించారు. బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పలువురు పూలమాలలు చేసి ఘనంగా నివాళు లర్పించారు. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పోతురాజు,రాష్ట్ర వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల. ధనకోటి , వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్ , మండల కో ఆప్షన్ షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి తాసిల్దార్ టి శ్రీనివాసులు పూలమాల వేసి నివాళులర్పించారు. జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడులో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రిన్సిపాల్ జి.ఎల్. సుధారాణి పాల్గొని మాట్లాడారు.


ఉలవపాడులో..

గుడ్లూరు : గుడ్లూరు లోని ప్రభుత్వ పాఠశాలల్లో ం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల హెచ్ం రామ్మోహన్‌రావు మాట్లాడారు.

సైదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యాసరచన,క్విజ్, డ్రాయింగ్, పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఊటుకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది నారాయణ పాల్గొని మాట్లాడారు.

కందుకూరు : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం టిడిపి కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బెజవాడ ప్రసాద్, అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడారుకందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం,ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడు కొండలు నరేంద్ర మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనూ వేడుకలు జరిగాయి. టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడారు.స్థానిక వైసిపి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగినది. గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, షేక్ రఫీ,రావులకొల్లు బ్రహ్మానందం, గేరా మనోహర్, వల్లూరి కోటేశ్వరరావు,నన్నం పోతురాజు,పాశం కొండయ్య ,యరమాల నాగభూషణం, తల్లపనేని గోపి, చెక్కా సింగయ్య, కూరపాటి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.


కందుకూరులో..

హాస్టల్ భవనాలు పున:ప్రారంభం

ప్రజాశక్తి - లింగసముద్రం

పిల్లలకు చిన్నప్పటినుంచి మానవతా విలువలు నేర్పిందుకు తల్లిదండ్రులు ప్రయత్నించాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుసూచించారు. తిమ్మారెడ్డిపాలెంలోని ఏపీ మోడల్ స్కూళ్లలో, బాలికల హాస్టల్ భవనాలను ఆధునికరించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ ఇటీవల బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో, విద్యార్థులకు మానవతా విలువల పట్ల అవగాహన పెంచేందుకు కార్యక్రమం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే తిమ్మారెడ్డిపాలెం గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడి స్టాక్ బోర్డును పరిశీలించారు. కార్యక్రమాల్లో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కమిషనర్ డి. వెంకటసుబ్బయ్య, జి సి డి ఓ మమత,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ తహసిల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, ఎంఈఓలు మాల్యాద్రి, శివకుమార్ మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం మోడల్ స్కూల్ చైర్మన్ ఉప్పుటూరి మాధవ,తిమ్మారెడ్డి పాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు కేశంరెడ్డి మాల్యాద్రి,తెలుగుదేశం పార్టీ నాయకులు బ్రహ్మయ్య,నీలం బ్రహ్మారెడ్డి, నాగిరెడ్డి,అడపా రంగయ్య, గాలంకి ప్రసాద్, జంపాల శివ, బోయిళ్ళ కొండనాయుడు, సోంపల్లి మనోహర్, కొణిదెల శీను ఉన్నారు.

వలేటివారిపాలెం : విద్యార్థుల్లో మానవతా విలువలను పెంచాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని చుండి మోడల్ స్కూల్లో హస్టల్ భవనంలో బుధవారం పునఃప్రారంబించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడారు. అసిస్టెంట్ ప్రాజెక్టు కమీషనర్ డి. వెంకటసుబ్బయ్య, డిసిడిఓ మమత, మోడల్స్కూల్ ప్రిన్సుల్ శ్రీవెంకటేశ్వర్, మం డల టీడీపీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, నాయకులు చెరువుపల్లి మాల్యాద్రి, కామినేని అశోక్, కామినేని వీరయ్య, చెరువుపల్లి సాంభశివరావు, చొప్పర రాఘవులు, మేకల అశోక్, చొప్పర చినబ్రహ్మయ్య పాల్గొన్నారు.


లింగసముద్రం మండలంలో..

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లా నుంచి తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షదాయకం అని కందుకూరు అభివద్ధి మండలి సభ్యులు అభిప్రాయపడింది. వారు ఓ ప్రకటన విడుదల చేశారు. కందుకూరులో ప్రకాశంలో కలిపే ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న జేఏసీ సభ్య పార్టీలు, సంఘాలకు వ్యక్తులకు, కందుకూరు ప్రజలకు అందరికీ కందుకూరు అభివృద్ధి మండలి కతజ్ఞతలు, అభినందనలు తెలిజేసింది. అభినందనలు తెలిపిన వారిలో కందుకూరు నియోజకవర్గ అభివద్ధి మండలి అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు డాక్టర్. దివి. శివరాం, ఉపాధ్యక్షులు, బ్యాంకు అధికారుల సంఘం మాజీ నాయకులు పాలేటి. కోటేశ్వరరావు ,కన్వీనర్లు తోకల.వెంకటేశ్వర్లు తదతరులు ఉన్నారు.

'ఇంటూరి'కి ధన్యవాదాలు

కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలిపేందుకు కృషి చేసిన కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు అని కందుకూరు జే ఏ సి కన్వీనర్ బెజవాడ ప్రసాద్ అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్, ఇంటూరి నాగేశ్వరరావు లు ప్రజలకు న్యాయం చేశారని వారందరికీ అయన ధన్యవాదాలు తెలిపారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం

ప్రజాశక్తి-విడవలూరు: కోవూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్య సాధనలో కేవలం అధికారులే కాదు స్థానిక నాయకులు కూడా చొరవ చూపాలని ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ప్రజా దర్బార్ కార్యక్రమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏటూరి శ్రీహరి రెడ్డి, టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, అడపాల జనార్దన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, సత్యం రెడ్డి, ఏసోబు, వెంకటరమణయ్య పాల్గొన్నారు.




గిరిజనులకు అండగా ఉంటా

ప్రజాశక్తి-విడవలూరు: సామాజికంగా వెనుకబడి ఉన్న గిరిజనుల ఆర్థికాభివృద్ధికి పాటు పడతానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. మండలంలోని పార్లపల్లి గ్రామంలో ఎ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె 500 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గిరిజను వెనుకబాటుతనం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకోవాలంటే కావలసిన కనీస ఆధార్ కార్డు గుర్తింపుకు కూడా నోచుకోని గిరిపుత్రుల దీన పరిస్థితి తెలుసుకొని జిల్లాలో గిరిజనుల కోసం ప్రత్యేక ఆధార్ డ్రైవ్ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఏటూరి శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, అడపాల జనార్దన్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి కావలి.: ఒంగోలు మాజీ పార్లమెంట్ సభ్యులు, శ్రీశ్రేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి సందర్భంగా, కావలి ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న మాగుంట పార్వతమ్మ రోడ్‌లోని కావ్య విగ్రహం వద్ద ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాగుంట అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,"బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తన ధ్యేయంగా, జీవితాన్ని ప్రజల సేవకే అంకితం చేసిన మహానుభావుడు మాగుంట సుబ్బరామిరెడ్డి . ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడం మావంతువ్య అన్నారు. గుంటుపల్లి రాజకుమార్ చౌదరి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాగుంట అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకునికి నివాళులు అర్పించారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

రెడ్ క్రాస్‌తో ఎంఎస్ఆర్‌కు విడదీయరాని అనుబంధం

ప్రజాశక్తి- కావలి.: జిల్లాలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు విస్తరించడానికి మాగుంటసుబ్బరామిరెడ్డి, వారి కుటుంబసభ్యులు, విశేషంగా కృషి చేశారని, ఆర్థికంగా అండగా నిలిచి ప్రోత్సాహించారని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం రెడ్ క్రాస్ భవనంలో సుబ్బరామిరెడ్డి జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి రెడ్ క్రాస్ ప్రతినిధులు, రెడ్ క్రాస్ సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, నెల్లూరులో రాష్ట్రంలోనే తొలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం ఏర్పాటుకు సుబ్బరామిరెడ్డి స్ఫూర్తిని అందించడంతో పాటు భూరి విరాళం అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్ జి హరనాథ్,రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బాలాలయ విగ్రహాలు నిమజ్జనం.

ప్రజాశక్తి-ముత్తుకూరు: కృష్ణపట్నం గ్రామంలోని రాష్ట్ర ప్రభుత్వ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం బాలాలయ విగ్రహాలను బుధవారం సముద్ర తీరంలో జల నిమజ్జనం చేశారు. ఆలయ చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గిరి కృష్ణ, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, గ్రామస్తుల సమక్షంలో వేద పండితులు విగ్రహాలకు సంప్రోక్షణ చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

50 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి-కావలి: కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయ పరిధిలోని బోగోలు మండలం, నాగులవరం గ్రామంలో నెల్లూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి అనిత కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందితో కలిసి బుధవారం దాడి చేసి 50 (180ఎం.ఎల్)మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో బాధ్యుడైన చెట్టుపల్లి వెంకయ్య అనే వ్యక్తిపై కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయ కార్యాలయంలో కేసు నమోదు చేసి, వ్యక్తిని అరెస్టు చేయడం జరిగిందని కావలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుంకర శ్రీనివాసులు తెలియజేశారు.

“రైతన్న మీకోసం”పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: రైతన్న మీకోసం కార్యక్రమాన్ని దాసరిపల్లి అప్పసముద్రం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు విత్తనశుద్ధి ప్రస్తుతం పంటలలో తీసుకోవాల్సిన సమగ్రసస్య రక్షణ చర్యలు గురించి వివరించారు. అనంతరం డిమాండ్ ఆధారిత పంటలు, నీటి లభ్యత, అగ్రిటెక్ వ్యవసాయం, డ్రిప్, స్ప్రింకలేరు సదుపాయాలు గురించి వివరించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలు పై అవగాహన కల్పించారు. వ్యవసాయ శాఖ అధికారులు అందిస్తున్న సలహాలు సూచనలతో పకతి తదితర పంటలు అధిక దిగుబడిని రాణించవచ్చని పెట్టుబడులు పూర్తిస్థాయిలో తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామల రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఉదయగిరిలో

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం ఇర్లపాడులో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం కరపత్రాలను అందజేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న రైతుల వివరాలనుపైఅధికారులకు నివేదిక పంపించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్ కవిత మండల విస్తరణ అధికారి కె వెంకటేశ్వర్లు, సర్పంచ్ గుర్రం శ్రీనివాసులు పశుసంవర్ధక అధికారి రామకృష్ణ గుర్రం నాగేశ్వరరావు మరియు రైతులు పాల్గొన్నారు.


మర్రిపాడులో

నాలుగు లేబర్ కోడ్ల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి


కావలిలో నిరసన తెలుపుతున్న నాయకులు


ఉదయగిరిలో నిరసన తెలుపుతున్న నాయకులు


పొదలకూరులో నిరసన తెలుపుతున్న నాయకులు


ఆత్మకూరు ఎల్ఐసి ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-కావలి.: ఆల్ ఇండియా కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం కావలిలో కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కావలిఏరియా ఆసుపత్రి వద్ద నుండి కార్మికులు ప్రదర్శనగా బయలు దేరి, కోర్టు సెంటర్, బి పి ఎస్ సెంటర్ల ,మీదుగా తిరిగి ఉదయగిరి రోడ్డు సెంటర్ కు చేరుకుంది. అక్కడకార్మికుల ను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. రెహానా బేగం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభు త్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టా లనుసవరించి,ఉద్యోగులకు, కార్మికులకు, వేతన జీవుల కు, శ్రామికులకు నష్టం కలి గించే నాలుగు లేబర్ కోడ్ల ను అమలు చేయాలని నోటిఫికేషన్ ఇవ్వటం చాలా దుర్మార్గమైన చర్య అని తెలియజేశారు. ఈ ర్యాలీలో ఏఐటియుసి నాయకులు డి.దర్గాబాబు, స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు ఎల్ శ్యామల, పిడిఎస్‌యు మాజీ నాయకులు కె భాస్కరు, మాట్లాడారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమో హన్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు సి హెచ్. వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు, బోసు, ఎం వెంకటేశ్వర్లు, యూనియన్‌ల నాయకులు జే బాబు, ఎంపోలయ్య, ఏ.నారాయణ, ప్రభావతి, టి.వెంకటేశు, పల్లెపాటి అనిత,ఓ రమేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదలకూరు కార్మికుల గొంతు నులిపే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి సిఐటియుకేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు పొదలకూరు మండలంలో మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ ఆఫీస్ ముందు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పంచేటి శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, మనీ, సుజాతమ్మ, శరణ్య ,వరలక్ష్మి, షఫీ బాబి, పద్మజ, ఎస్ఎఫ్ఐ నాయకులు రషీద్, మస్తాన్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఉదయగిరి : కార్మిక హక్కులను కాలరాసేలా ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్ కోడ్ ల అమలును వ్యతిరేకిస్తూ కార్మిక రైతు సంఘ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ లో నిరసన తెలిపి రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేకిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొడుతూ రైతులు గతంలో చేపట్టిన ఉద్యమం సందర్భంగా ప్రభుత్వ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్పొరేట్ శక్తులకు యాజమాన్లకు కార్మికుల జీతాలు తగ్గించే స్వేచ్ఛను ఇవ్వడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్మిక సంబంధాల కోడ్ లో యూనియన్ ఏర్పాటు, సమ్మె చేయడానికి అవకాశం లేకుండా సమ్మె హక్కును లేకుండు కాలరాస్తున్నారని దుయ్యబట్టారు. గత రైతు పోరాటంలో కనీస మద్దతు ధర చట్టం తేవాలని పోరాటంలో అమరులైన 736 మంది రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవర్ణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజాభి మా భిన్నంగా కార్పొరేట్ శక్తులకు భూములను ఇవ్వడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌ల ను వెనక్కు తీసుకోవాలని, లేకపోతే దేశవ్యాప్తంగా కార్మికుల పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కోడే రమణయ్య, ఐద్వా మహిళా నాయకురాలు విజయమ్మ, కామాక్షమ్మ, నాయకులు వెంకటేశ్వర్లు, నాయబ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఆత్మకూరు ఎల్ఐసి ఉద్యోగుల భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా 29 కార్మిక చట్టాలను 4 కోడ్స్ గా నోటిఫికేషన్ చేయడాన్ని ఉద్యోగుల నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఏకపక్ష ప్రజాస్వామిక లేబర్ కోడ్స్ ని నోటిఫికేషన్ నిరసిస్తూ ఉపసంహరించుకోవాలని, వెంటనే రద్దు చేయాలి. ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని , పని గంటల పెంపుదలను నిలుపుదల చేయాలని, హైర్ అండ్ ఫైర్ పద్ధతిని రద్దు చేయాలని , పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కార్మికుల ప్రయోజనాలను కాల రాసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీమా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి.రమేష్, బ్రాంచ్ కార్యదర్శి శ్యాం ప్రభాకర్, ఎం. రమాదేవి , బ్రాంచ్ ఉద్యోగుల అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

టిడిపి నేత దారుణ హత్య:

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని గట్టుపల్లి చింతలపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత గొట్టిపాటి ప్రసాద్ నాయుడు(53) బుధవారం దారుణ హత్యకు గురయ్యారు. తన సొంత కోళ్ల ఫారం లోనే దుండగులు హత్యకు వడిగట్టారు. సంఘటన స్థలాన్ని కావలి డిఎస్పి శ్రీధర్, సిఐ వెంకటనారాయణ, జలదంకి ఎస్ఐ లతీ పున్నీసా లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామంలో కర మంత్రం ఉండగా గ్రామస్తులంతా అక్కడ ఉన్నారని ఈ సమయంలోనే ఈ ఘటన జరిగి ఉంటుందని భావిస్తున్నామన్నారు. మృతుని కుటుంబీకులు పలువురుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆ దిశగా కూడా విచారణ చేపడతామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కావలి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఓ వ్యక్తి మృతి చెందాడని, ఆ వ్యక్తి సంబ ధీకులు తమకు సమాచారమివ్వాలని ఆత్మకూరు ఎస్ఐ సాయిప్రసాద్ బుధవారం పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేరే సమయంలో పేరు సుధాకర్ అని తెలిపారని, వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉంటుందన్నారు. కాఫీ కలర్ టీషర్టు, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నారని, ఆ వ్యక్తి ఊరు, వివరాలు తెలిసిన వారు ఆత్మకూరు సిఐ 9440796371, ఎస్ఐ 9440796390 నెంబర్లకు సమాచారమివ్వాలన్నారు.

ప్రజాశక్తి-కోవూరు: మండల పరిధిలోని సత్రం వీధిలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కనిపించడం స్థానికుల్లో ఒక్కసారిగా కలకలం రేపింది. మృతదేహాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించారు.సూచన అందు కున్న పోలీసులు అక్కడికి చేరుకొని పంచనామా నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రాథమికంగా మృతుని వివరాలు తెలియరాలేదని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని గుర్తింపునకు సహకరించాలని ప్రజలను పోలీసులు కోరారు.

ఘనంగా పలుచోట్ల రాజ్యాంగ దినోత్సవం

ప్రజాశక్తి-ఉదయగిరి: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ వైసీపీ నాయ కులు షేక్ దస్తగిరి అహ్మద్ మాట్లాడారు..

ప్రజాశక్తి-దుత్తలూరు : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దుత్తలూరు ఏ.పి.మోడల్ స్కూల్, అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ జే.సైమన్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: స్థానిక జెడ్‌పి హై స్కూల్ లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెడ్మాస్టర్ బుజ్జయ్య , ఎంఇఒ మల్లయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ సల్మా, విఆర్ఒ అరుణ, పోలీస్ లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విడవలూరులో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ ఘనతను ఆమె వివరించారు.

ప్రజాశక్తి-వింజమూరు : రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థు చే భారీ ర్యాలీ నిర్వహించారు ముందుగా బంగ్లా సెంటర్ నుండి వింజమూరు దేవత మహల్ సెంటర్ వరకు విద్యార్థులు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు . అనంతరం ర్యాలీని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడారు.

ప్రజాశక్తి-కొడవలూరు రూరల్.: భారత రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు గురించి విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ గుణశేఖర్ సూచించారు. ఆ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం ఘన ంగా నిర్వహించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: అట్టడుగు,అణగారిన వర్గాల అభ్యున్నతి, ప్రజాస్వామ్య పరిడవిల్లత, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం వంటి విలువలకు మార్గదర్శక దీప స్తంభం రాజ్యాంగమని ప్రధానోపాధ్యాయురాలు పి. వేదవతి అన్నారు.


కావలి డిబిఎస్‌లో నివాళులర్పిస్తున్న దృశ్యం

.కార్యక్రమంలో గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు నిర్మల, అరుణకుమారి, మున్వర్, అహ్మ దున్నిసా, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ విజ యలక్ష్మి, గ్రంథాలయాధికారి నారాయణరావు, చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులు డాక్టర్ కేశవ్ కుమార్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: పట్టణంలోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఎంవీఐ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో ఆఫీసు సిబ్బంది. డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ అమలుకై పోరాడుదామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి పేర్కొన్నారు. బుధవారం కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. జరుగుమల్లి విజయరత్నం, బాపట్ల సత్యవతమ్మ, జెడ్డా వాసు, గోళ్ళ తిరుపతి, విద్యార్థుల నాయకులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి.హెచ్. శ్రీదేవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో

రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా పొలిటికల్ సైన్స్ హెడ్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత చరిత్ర అధ్యాపకులు డా. జక్కుల కృష్ణ ప్రసాద్ బాబు, కళాశాలప్రిన్సిపల్ డా. పి. సుబ్ర హ్మణ్యం నాయుడు, డా. ఆర్. మాల్యాద్రి మాట్లాడారు.

డిబిఎస్‌లో

మద్దూరు పాడులోని డి.బి.ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్. ఎం.ఎల్.ఎస్ దేవకుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి.వి. రావు మాట్లాడారు.కార్యక్ర మంలో కళాశాల ఏ.ఓ జి.రమేష్ బాబు, వివిధ భాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విట్స్‌లో

స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ పర్యవేక్షణలో విద్యార్థులకు “భారతరాజ్యాంగదినోత్సవం” పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. అనిల్ కుమార్ మాట్లాడారు. అనంతరం అధ్యాపకులు ఎస్.కె. అబ్దుల్ షఫీర్ విద్యార్థులచే రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా కళాశాల చైర్మన్ దొడ్ల విద్యాధర్ కుమార్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ప్రత్యూష రెడ్డి, లిఖిత్ రెడ్డి విద్యార్థులను, నిర్వాహకులను అభినందించారు.


నివాళులర్పిస్తున్న ఆత్మకూరు మోటారు వెహికల్స్అధికారి

చెక్కులు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు: టీడీపీ నాయకులు బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి పదవ తరగతి విద్యా ర్థులకు చేయూతనం దించారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 310మంది విద్యార్థులకు బుధవారం ఆయన బూధవాడ సొసైటీ చైర్మన్ వనిపెంట సుబ్బారెడ్డి ద్వారా విద్యార్థుల పరీక్ష ఫీజులకు చెందిన చెక్కులను ఎంఇఒ తిరుపతయ్య కు అందజేశారు.కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నాయకులకు ఎంఎల్ఏ పరామర్శ.

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం రోజు పలు కార్యక్రమాలలో పాల్గొంటూ వివిధ గ్రామాలను సందర్శించారు. ప్రజలతో సమీపంగా ఉండి వారి సంతోషాల్లో భాగస్వాములై, బాధల్లో భరోసా ఇచ్చారు. బోగోలు మండలం విశ్వనాథ రావుపేటకు చెందిన లేళ్లపల్లి సురేష్ బాబు కొత్త గృహప్రవేశం సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఇంటిలో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు.ఏడూరి జగదీష్ , శ్రీమతి దీపిక కుమారుడు ప్రసన్న కుమార్ వివాహం బుధవారం బోగోలు మండలం, బిట్రగుంట రైల్వే ఇనిస్టిట్యూట్‌లో జరిగింది. ఈ వేడుకకు హాజరైన వధూవరులను ఆశీర్వదించారు.

హెల్మెట్ తప్పనిసరి

ప్రజాశక్తి-సంగం: స్థానిక జాతీయ రహదారి కూడలి వద్ద ఎస్‌పి అజితా వేజెండ్ల ఆదేశాల మేరకు రోడ్డు సేఫ్టీ వారియర్స్ బృందం అధికారిగా ఉన్న ఎస్ఐ రాజేష్ హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులను ఆపి, చలానాలు విధించారు.జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో అధిక శాతం ద్విచక్ర వాహనాలకే జరుగుతున్నాయనీ తెలియచేశారు.మీరు మాకు కట్టే చలానాలకు బదులు ఒక నాణ్యమైన హెల్మెట్ కొనుక్కోవాలని సూచించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జెస్సికా

ప్రజాశక్తి-కొడవలూరు రూరల్.: రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మండలంలోని యల్లాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని జెస్సికా (9వతరగతి) ఎంపికైనట్లు హెచ్ఎం మోహన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా అహోభిళంలో ఈ నెల 28,29 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి బేస్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థిని పాల్గొనే అవకాశం లభించడం అభినందనీయమని తెలిపారు..

